ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -293 పేజీలు - 08 వెల - 06/- శనివారం 25 జనవరి 2025

## ఏపీకి 17వ స్థానం ,తెలంగాణకు 8వ స్థానం

### 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసిన నీతి ఆయోగ్

జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా వ్యవహరించే నీతి ఆయోగ్ 2022-23 ఏడాదికి గాను ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసింది. 2022-23లో ఏపీ 17వ స్థానంలో నిలిచినట్టు నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఏపీ ఆర్థిక ఆరోగ్య స్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. 2022-23లో పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య స్థితి బాగుందని వివరించింది. రాష్ట్రాల రెవెన్యూ సమీకరణ, వ్యయం, అప్పులు, చెల్లింపుల సామర్థ్యం తదితర అంశాల ప్రాతిపదికగా నీతి ఆయోగ్ ఈ నివేదిక రూపొందించింది. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ ఈ నివేదికను విడుదల చేశారు.

NITI Aayog

## జన్మత: పౌరసత్వ రద్దుపై ట్రంప్‌కు కోర్టు షాక్!

**ప్రమాణ స్వీకారం చేస్తూనే జన్మత: పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఆదేశాలు**

**వీటిని సవాలు చేస్తూ కోర్టులను ఆశ్రయించిన 22 రాష్ట్రాలు**

**ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా పక్కనపెట్టిన సియాటిల్ కోర్టు**

జన్మత: పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ప్రపంచాన్ని నిర్ఘాంతపరిచిన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సియాటిల్ ఫెడరల్ కోర్టు షాకిచ్చింది. ట్రంప్ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ వాటిని తాత్కాలికంగా నిలిపివేసిందిమిగతాది 2లో...



## రాజకీయాలకు గుడ్ బై...

వైకాపాలో విజయసాయి రాజకీయ కలకలం

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన

రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు వెల్లడి



## ప్రణాళికలతో సిద్ధంగా ఉండండి

### దావోస్ చర్చలు కార్యరూపం దాల్చేలా అధికారులకు చంద్రబాబు ఆదేశాలు

**ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన**

**నేరుగా అర్థరాత్రి ఢిల్లీకి చేరిక**

**కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ**

**సాయంత్రం విజయవాడకు చేరుకున్న సిఎం**

**దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై చంద్రబాబు ఫోకస్**

**దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు**

**ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని సీఎస్ కు సూచన**



అమరావతి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు,



ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. దావోస్ లో తాము జరిపిన పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకున్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, మిగతాది 2లో...

## బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు




ఏపీ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై స్పందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

బీఆర్ఎస్ హయాంలో నదీజలాల విషయంలో నష్టం జరిగిందన్న ఉత్తమ్

బీఆర్ఎస్ హయాంలో జరిగిన నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడి

బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసినట్లు వెల్లడి

## అటవీ శాఖలో సమూల మార్పులపై పవన్ కల్యాణ్ దృష్టి

**అధికారులకు కీలక ఆదేశాలు**

**శాఖలో ఉన్న సమస్యలు, పరిష్కారం మార్గాలపై నివేదిక సిద్ధం**

**అమరావతి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్)** గత ఆరు నెలలుగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి స్థాయిలో దృష్టి నిలిపి, గ్రామీణ పాలన, క్షేత్రస్థాయి పర్యటనలు, అభివృద్ధి, సంస్కరణలతో తనదైన ముద్ర వేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాజాగా తన పరిధిలోని అటవీశాఖలో సమగ్ర మార్పుల మీద దృష్టి సారించారు. రాష్ట్ర అటవీశాఖకు ఎదురవుతున్న సవాళ్లను, శాఖాపరంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రాధాన్య క్రమంలో మార్పులు తీసుకురావాలని భావిస్తున్నారు. దశాబ్దాలుగా అటవీ శాఖలో ఉన్న సమస్యలు, పరిష్కారం మార్గాలపై సత్వరమే నివేదిక సిద్ధం చేయాలని శాఖ పి.సి.సి.ఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్‌లను ఆయన ఆదేశించారు. గత కొన్నాళ్లుగా అటవీ శాఖ సరైన ప్రగతిని సాధించలేకపోయిందని ఆయన గుర్తించారు.మిగతాది 2లో...



## వక్ఫ్ సవరణ జెపిసిలో గందరగోళం

### సమావేశం నుంచి విపక్ష ఎంపి సస్పెన్షన్

న్యూఢిల్లీ,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్)

వక్ఫ్ సవరణ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో 10 మంది విపక్ష ఎంపీలపై ఒక రోజు పాటు సస్పెన్షన్ వేటు వేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీలు.. కమిటీ కార్యకలాపాల తీరు పట్ల లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ తమను ఉద్దేశ పూర్వకంగానే సస్పెండ్ చేశారని స్పీకర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. అప్పటి వరకు ఫోన్‌లో మాట్లాడిన జగదాంబికా పాల్ ఉన్నట్టుండి తమను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కార్యకలాపాలు సజావుగా సాగేలా కమిటీ ఛైర్మన్‌ను ఆదేశించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

## టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

తిరస్కరించిన సుప్రీంకోర్టు




## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం

**ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లు పిలిచామన్న నారాయణ**

**టాప్ 5 నగరాల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేదే లక్ష్యమని వ్యాఖ్య**

**250 మీటర్ల ఎత్తుతో అసెంబ్లీని నిర్మిస్తామన్న మంత్రి**

అమరావతి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభమయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ...మిగతాది 2లో...



## బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

**డబ్ల్యూఈఎఫ్ వేదికపై ఆంధ్రప్రదేశ్ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం**

**30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు**

**8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు**

అమరావతి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) బ్రాండ్ ఏపీ పునరుద్దరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికపై యువనేత, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ గళాన్ని వినిపించారు. దావోస్ లో విజయవంతంగా తన పర్యటన పూర్తి చేసుకుని నేడు స్వదేశానికి బయలుదేరారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ అయ్యారు. మిగతాది 2లో...



# అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)
మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు. మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు. 2019కి ముందే టీడీపీ హయాంలో జడ్జ్ లు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,053 ఫ్లాట్ లతో అపార్ట్ మెంట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తామని... సమావేశాలు లేని రోజుల్లో దాన్ని టూరిజం స్పాట్ గా మార్చేలా డిజైన్లు రూపొందించామని చెప్పారు. తాగునీటి పైపులు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ లో ఉండేలా చేస్తున్నామని తెలిపారు.

# జన్మతః పౌరసత్వ రద్దుపై ట్రంప్‌కు కోర్టు షాక్!

(మొదటి పేజీ తరువాయి)
. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తూనే ట్రంప్ పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీచేశారు. వాటిలో జన్మతః పౌరసత్వ రద్దు కూడా ఒకటి. ట్రంప్ ఆదేశాలపై అమెరికా వ్యాప్తంగా కలకలం రేగింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ అమెరికాలోని 22 రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించాయి. ట్రంప్ ప్రత్యర్థి పార్టీ డెమొక్రాట్ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఒరెగాన్ రాష్ట్రాలు సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని వాదించాయి. ఈ నేపథ్యంలో న్యాయస్థానం ఆ ఆదేశాలను తాత్కాలికంగా పక్కనపెడుతూ ఆదేశాలు జారీచేసింది.

### మళ్లీ విజృంభిస్తున్న మంకీ ఫాక్స్ వైరస్..

# బెంగళూరులో తొలి కేసు నమోదు



బెంగళూరుజనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్)
బెంగళూరు : కొత్త ఏడాది ప్రారంభమై నెల రోజులు గడవక ముందే బెంగళూరులో తొలి మంకీ ఫాక్స్ పాజిటివ్ కేసు నమోదైంది. దుబాయ్ నుంచి వచ్చిన 40 ఏళ్ల వ్యక్తికి %వీజూశీఞ% పాజిటివ్ నిర్ధారనైంది. ప్రస్తుతం అతడిని విక్టోరియా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. దుబాయ్ నుంచి బెంగళూరు విమానంలో వచ్చిన అతడి కాంటాక్ట్ లిస్టను అధికారులు ట్రాక్ చేసే పనిలో పడ్డారు. ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందకుండా అన్ని నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.గతేడాది ఆఫ్రికాలోని సుమారు 15 దేశాలు ఈ ప్రాణాంతక ఇన్‌ఫెక్షన్‌తో పోరాడాయి. దీంతో 2024 ఆగస్టు మధ్యలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. కాగా మంకీ వైరస్ మొదటిసారి సెప్టెంబర్ 2023లో కాంగోలో బయటపడింది. స్వీడన్, థాయ్‌లాండ్‌తో సహా పలు దేశాల్లో ఈ వైరస్ కేసులు వేగంగా వ్యాప్తి చెందాయి.ఇటీవల, బ్రిటన్ ఆరోగ్య భద్రతా ఏజెన్సీ కూడా ఇంగ్లాండ్‌లో మరో వేరియంట్ క్లాడ్ %×ఎ% కేసు నమోదైనట్లు నివేదించింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ దేశంలో ఇది ఆరో కేసు..

# అటవీ శాఖలో సమూల మార్పులపై పవన్ కల్యాణ్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)
సమర్థత కలిగిన నాయకత్వం అటవీ శాఖకు ఉన్నప్పటికీ సరైన ఫలితాలు సాధించలేకపోయిందని, దీన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శాఖలో పూర్తిస్థాయి మార్పుచేర్పులతో మళ్లీ అటవీశాఖను రాష్ట్ర అవసరాల్లో, అభివృద్ధిలో ప్రాధాన్య స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం మొదలుపెట్టారు. నూతనోత్తేజంతో, అద్భుత ప్రగతిలో అటవీ శాఖ పచ్చగా కళకళలాడాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో భూముల పరిరక్షణను తొలి ప్రాధాన్యంగా తీసుకున్నారు. ముఖ్యంగా కడప అటవీ డివిజన్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆ డివిజన్ పరిధిలో విలువైన భూములు, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే భూములను రక్షించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.
శేషాచలంలో లభ్యమయ్యే ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడంపై పకడ్బందీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి వేర్వేరు మార్గాల్లో ఇతర రాష్ట్రాల సరిహద్దుల ద్వారా అక్రమ రవాణా అవుతున్న ఎర్రచందనాన్ని అరికట్టాలని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని పోలీసులకు దొరుకుతున్న ఎర్రచందనాన్ని వారు అక్కడే వేలం వేస్తుండటంతో రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని గుర్తించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ .. రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ఠమైన నిఘా ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అడవుల్లో దొరుకుతున్న నాణ్యమైన, మేలైన, అరుదుగా దొరికే అటవీ ఉత్పత్తుల నుంచి ఆదాయం పెంపుదలకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని భావిస్తున్నారు. గిరిజనులను దీనిలో భాగం చేసి మార్కెటింగ్ చేయడం మీద తగిన మార్గం చూపాలని భావిస్తున్నారు. దానికి కార్పొరేట్ మార్కెట్ రంగంలో ఉన్నవారి సహకారం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన విధంగా రాష్ట్రం 50 శాతం పచ్చదనం అభివృద్ధిని సాధించే దిశగా ముందుకు వెళ్లవచ్చని అధికారులకు పవన్ సూచించారు.
అంతే కాకుండా వన్య ప్రాణుల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అడవుల్లో వేటను నిషేధించి, నిఘాను పెంపొందించడంతో పాటు గిరిజనులు సైతం అటవీ ప్రాణుల రక్షణ పట్ల చైతన్యం తీసుకురావడం ప్రధానమైన అంశంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాల్లో మదపుటేనుగుల గుంపు సమస్యపై సమీక్షించారు. కర్ణాటక ప్రభుత్వంతో మరోసారి మాట్లాడి కుంకీ ఏనుగులను త్వరితగతిన తీసుకురావాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.
దేశం ఏటా రూ.22 వేల కోట్ల విలువైన కలప ఆధారిత దిగుమతులను చేసుకుంటున్న నేపథ్యంలో దాన్ని నివారించేందుకు అటవీ శాఖ ద్వారా దేశ అవసరాలకు తగిన కలప ఉత్పత్తులను తయారు చేసే దిశగా ఓ సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేయాలని పవన్ భావిస్తున్నారు. రాష్ట్రం నుంచి అధికంగా కలప ఉత్పత్తులు తయారు అయితే, దేశం దిగుమతి చేసుకునే ఉత్పత్తులను తయారు చేయగలిగితే అద్భుతాలు సాధించవచ్చని, 2047 నాటికి భారతదేశం కలప ఉత్పత్తులను ఎగుమతి చేసే దిశకు చేరుకోవాలని కార్యాచరణ నివేదికను రూపొందించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)
తొలిరోజున స్విట్జర్లాండ్ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపించారు. వివిధరంగాలకు చెందిన 9 మంది అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు.
రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సహకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందో ప్రత్యక్షంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని సాక్షాత్కరించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన మంత్రి లోకేశ్ ఒక్కక్షణం కూడా వృథా చేయలేదు. ఒకవైపు సమావేశాల్లో పాల్గొంటూనే ఖాళీ దొరికినపుడల్లా సీఎన్ బీసీ–టీవీ18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరై ఏపీలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరిస్తూ పారిశ్రామికవేత్తలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్కరణలు, ఫార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని ఆవిష్కరించారు.మైనస్ డిగ్రీల ప్రతికూల వాతావరణంలోనూ ఒకవైపు మంచువర్షం పడుతున్నా లెక్కచేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా దావోస్ రోడ్లపై నడుచుకుంటూ సమావేశాలకు హాజరై ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో శెభాష్ అనిపించుకున్నారు. గురువారం తమ పుట్టిన రోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన చదువు, ప్రపంచ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో డబ్ల్యూఈఎఫ్ వేదికగా వివిధ రంగాలపై నిర్వహించిన సమావేశాల్లో అలవోకగా తన మనోగతాన్ని వెల్లడించారు.
ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో సీఎం చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే వారిని ముఖ్యమంత్రుల చేతులమీదుగా సత్కరించారు. తాము కలిసిన పారిశ్రామికవేత్తలందరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటారు. తాను ఎక్కడున్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేశ్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు. ఇక దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధం చేసుకొని వెళ్లారాయన. ఎటువంటి ఆడంబరాలకు తావీయకుండా డబ్ల్యూఈఎఫ్ వేదికగా ఏపీ బ్రాండ్ కోసం లోకేశ్ చేసిన కృషి కార్యరూపం దాల్చి త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

# ప్రణాళికలతో సిద్ధంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)
చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.
వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం.
ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం ద్వారా భారీగా పెట్టుబడుల ఆకర్షణ కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగిసింది. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివిధ రంగాలకు చెందిన సుమారు 15 అత్యున్నత వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా గడిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అందుకు అనువైన పరిస్థితులను వివరించారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత ఢిల్లీకి చేరుకున్నారు.
దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందు వరకు సీఎం వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం చర్చలు జరిపారు. ప్రఖ్యాత పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్ ఛైర్మన్ ఆంద్రీ హాఫ్‌మన్‌తో సమావేశమయ్యారు. యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్‌తోనూ భేటీ అయ్యారు. దావోస్‌లో 4 రోజులపాటు వివిధ రంగాలకు చెందిన వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం తీసుకొచ్చిన పాలసీల గురించి చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలు.. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి వివరించారు. ఇక్కడి అనుకూల పరిస్థితులను స్వయంగా వచ్చి పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఢిల్లీలో ఆయనకు మాజీ ఎంపి కంభంపాటి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. మంత్రి కందుల దర్గేశం ఘనంగా స్వాగతం పలికారు.

# బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. బనకచర్ల విషయంలో తమ ప్రభుత్వంపై హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో నదీ జలాల విషయంలో చాలా నష్టం జరిగిందన్నారు.
తాము అధికారంలోకి వచ్చాక నష్టం తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చాలా పొరపాట్లు చేసిందని, వాటిని తాము సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ ఇప్పటికే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశామన్నారు. ఏపీ పునర్విభజన చట్టానికి ఇది విరుద్ధమని, ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించవద్దని కేంద్రాన్ని కోరామన్నారు

# టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

## తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) :ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది.ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.

# విజయసాయి రాజకీయాలకు గుడ్ బై...

### -రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన

**-రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి -తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు వెల్లడి**

అమరావతి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి ఈనెల 25న రాజీనామా చేస్తున్నట్టు ట్వీట్ చేశారు.విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది. మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైకాపాలో కలకలం రేపింది.'ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన



జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. 'పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఎ÷-లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ప్రత్యేక ధన్యవాదాలు. తెదేపాతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# రాజమండ్రి విమానాశ్రంలో ప్రమాదం

## క్రెయిన్ తెగిపడి కార్మికుడికి గాయాలు



రాజమండ్రి,జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్) :రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్టెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్టక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్టక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

# ఓటు విలువతెలుసుకో.. భవితను మలుచుకో

**- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు - నగరపాలక కార్యాలయంలో సిబ్బందిచే ఓటర్లప్రతిజ్ఞ**

కర్నూలు ప్రతినిధి జనవరి 24(రిపబ్లిక్ న్యూస్) ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, శుక్రవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్ మాట్లాడుతూ ఓటరే ప్రజాస్వామ్య శక్తి అని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమేనన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ స్థాపనకు ఓటే కీలకమన్నారు. ఆలోచించి ఓటు వేయాలని, ఓటింగ్లో



పాల్గొనకపోతే దేశ భవిష్యత్తుకు నష్టం తెచ్చేవారవుతారన్నారు. ఎటువంటి ప్రలోభాలకు పాల్పడకుండా సరైన నాయకుడ్ని ఎన్నుకోవడంలో యువకులు ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్వో, తహసిల్దార్ ఇ.వెంకటలక్ష్మి, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్



ఎన్.చిన్నరాముడు, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ్, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు మంజూర్ బాష, రామక్రిష్ణ, స్వర్ణలత, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి**

**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో ఉండే జెడి కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు కనికే లక్ష్మన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి కామర్తిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు భరణి కాలప్ప మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత ప్రధానమైన వృత్తి అని చెబుతున్న పాలకులు బడ్జెట్లో చేనేతకు నిధులు లేకుండా చేయడం అన్యాయమని అన్నారు. తక్షణం చేనేత కార్మికుల సమస్యలపై 2000 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు జరిపిన సంక్షేమ పథకాలన్నిటిని అమలు జరుపుతానని చెప్పిన కూటమి ప్రభుత్వం నేతన నేస్తం పథకం అమలు జరపకుండా రద్దు చేయడం అన్యాయమని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున 200 యూనిట్లు ఉచిత కరెంటు చేస్తానని, జీఎస్టీ రద్దు లేదా రీయంబర్స్మెంట్ చేస్తానని ప్రకటించి ఇప్పటికీ అమలు జరపకుండా చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ క్రింది చర్యలు తీసుకోవాలని. రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని, చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలి లేదా రీయంబర్స్మెంట్ అమలు జరపాలని డిమాండ్ చేసింది. 200 యూనిట్లు ఉచిత




కరెంటుకు వెంటనే జీవో విడుదల చేయాలని, సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసింది. 30% రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని, నేతను నేస్తం మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని. బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేయాలని, పనిచేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలని, చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు నిర్మించాలని,స్వంత స్థలం ఉన్న కార్మికునికి ఇల్లు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయాలని.ప్రైవేట్ సెక్టార్ లోని చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండు స్కీమును అమలు చేయాలని, పట్టు, జరీ నూలు ధరలను 2021 నాటికి తగ్గించాలని, 40 శాతం రాయితీ ఇవ్వాలని. చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం చేయాలని. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు జరపాలని చేనేత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.గురుశేఖర్, పెద్ద కుమారస్వామి పి వీరన్న, గిడ్డయ్య, గంగాధర్, బుడ్డన్న, లక్ష్మన్న, ఏ కృష్ణ, కే లక్ష్మన్న, ఎస్ తిమ్మప్ప, ఎస్ బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ లో జనితమోన్ స్కిల్ (సిమ్యులేషన్) ల్యాబ్ ప్రారంభం







కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో జనిత మోన్ స్కిల్ (సిమ్యులేషన్) ల్యాబ్ ను ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిధులు డా.చిట్టి నరసమ్మ, అడిషనల్%డ% డి ఎం ఈ ప్రిన్సిపాల్, మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,చేతుల మీదగా ల్యాబ్ ప్రారంభించారు.కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ, గారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన జనత స్కిల్ ల్యాబ్ స్టూడెంట్స్ నాలెడ్జ్ యాడ్ స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఈ స్కిల్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు నిజ సమయంలో చూడగలిగే వ్యాధిలక్షణాలను, మరియు పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ ఆధునిక ప్రయోగశాల ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆక్సిడెంట్ పేషంట్స్ మరియు డెలివరీ కు వచ్చే పేషెంట్లకు వైద్యం ఎలా అందించాలి అనేదానిపై బొమ్మల ప్రోగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు అవగాహన ఉండేందుకు అదునాదన బొమ్మల ల్యాబ్ ను ప్రారంభించారు అని అన్నారు.ఈ కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, %చీ%.మంజులా రాణి, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్, వి.ధనలక్ష్మి, నర్సింగ్ కళాశాల ట్యూటర్స్, శోభరాణి, శాంతి భవాని, మంజుల, సరళ కుమారి మరియు నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి... ఎస్ఎఫ్ఐ

కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ లోనే కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో కూడా వెనుకబాటు గురవుతున్నారని అందుకు నిదర్శనం కర్నూల్ జిల్లా విద్యకు వెనుక బాటుకు నిదర్శనమని కే ప్రసన్నకుమార్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు జిల్లాలో విద్యా ప్రమాణాలలో రాష్ట్రంలోనే ప్రత్యేకమైన గుర్తింపు తెస్తామంటూ పత్రికా ప్రకటనలు ఇవ్వడం తప్పితే ఈ జిల్లాలో విద్యకు ప్రత్యేకమైన స్థానం కల్పించడం లేదని వాపోయారు. రాయలసీమ యూనివర్సిటీనీ ఆనాడు విద్యార్థి సంఘాల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడితే తెచ్చుకుంటే నేడు దానిని అభివృద్ధి కృషి చేయడానికి గత ప్రభుత్వమైన ఇప్పుడున్న కూటమి ప్రభుత్వమేన




ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు దాంతోపాటు జిల్లాలో క్లస్టర్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీలు సొంత భవనాలు నిర్మించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , బడ్జెట్లలో యూనివర్సిటీలకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఉదరకొట్టడం తప్ప కిందిస్థాయిలో నిధులు మంజూరు చేయడం లేదని దానిద్వారా ఎప్పుడో పూర్తి కావాల్సిన భవన నిర్మాణాలు ఇప్పటివరకు పూర్తి కావడంతో ,కొన్నిచోట్ల అవినీతి జరగడం మరికొన్ని చోట్ల భూములు ఆక్రమణకు గురవుతున్నాయని అన్నారు. కాబట్టి వీటి పైన కూటమి ప్రభుత్వం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి దోషులకు శిక్షలు పడేలా ప్రయత్నం చేస్తామంటున్నారు తప్ప ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు, దాంతోపాటు భవనాలు తొందరగా నిర్మాణాలు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చి అందులో తరగతులు నిర్వహించి విద్యార్థులకు పెద్దపీట వేస్తామని మాత్రం ఎక్కడా చెప్పడం లేదని కక్షపూరిత రాజకీయాలకు యూనివర్సిటీలు వాడుకుంటున్నారు తప్ప విద్యార్థులు భవిష్యత్తు గురించి ఏమాత్రం ఈ పార్టీల ఆలోచన చేయడం లేదని అన్నారు ఈ వైఖరినీ రాజకీయ పార్టీలు ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో విద్యార్థులఅందరినీ చైతన్యం చేసి ప్రభుత్వాలపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సాయి రవి జిల్లా నాయకులు అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఈ-శ్రమ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుంది

**గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ**



**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** కలెక్టర్ కార్యాలయంలోని సమాచార భవనంలో వర్కింగ్ జర్నలిస్టులకు డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఈ-శ్రమ కార్డులు పంపిణీ చేశారు. లేబర్ కార్యాలయ అధికారులు,సిబ్బంది సమాచార భవనం వద్దకు వచ్చి విలేకరులకు ఈ-శ్రమ కార్డులను ఆన్ లైన్ లో నమోదు చేసి ముఖ్య అతిథి డాక్టర్ శంకర్ శర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టుల విధి నిర్వహనలో ఎలాంటి రక్షణ లేకుండా ఉంటారని అలాంటి ఈ-శ్రమ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విలేకరులకు వార్తల విషయంలో దౌర్జన్య కారులతో, గుండాలతో ప్రాణాపాయ పరిస్థితులు ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విలేకరులకు ఎలాంటి సదుపాయాలు ఇస్తున్నారో తెలుసుకోవాలని సూచించారు. అందులో భాగంగానే ఈ-శ్రమ కార్డులు పంపిణీ చేశామని ఈ కార్డు ద్వారా జర్నలిస్టులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం వస్తుందన్నారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు శ్రీలక్ష్మి, కేశన్న, రాంప్రసాద్, విలేకరులు రామస్వామి, చెన్నయ్య, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను బ్రతకనిద్దాం

**యస్సీ,యస్టీ,బిసి, మైనార్టీ మహిళ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి**

**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి గర్భంలోనే ఆడ శిశువు అని తెలిస్తే గర్భాన్ని తొలగిస్తున్నటువంటి ఈ పురుషాధిక్య సమాజంలో ఆడపిల్లను పుట్టనిద్దామని లింగ నిర్ధారణ స్కానింగ్




సెంటర్లపై చర్యలు చేపట్టి సమాజంలో ఆడపిల్లను స్వేచ్ఛగా బ్రతకనిద్దామని ఆమె అన్నారు. ఆడపిల్లలకు ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందించి ఆడపిల్లల ఎదుగుదలకు కృషిచేయాలని ఆమె కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఆడ - మగ సమానము అనే జండర్ క్లాసులను నిర్వహించి ఇద్దరూ సమానం అన్న సందేశాన్ని చిన్నప్పటినుంచే పిల్లల్లో కలిగించాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా మరియు గుత్తి మండలం అధ్యక్షురాలు తాటికొండ సుంకమ్మ పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం అవగాహన ర్యాలీ

**మోటార్ సైకిల్ వెళ్లే టప్పుడు హెల్మెట్ తప్పని సరి - ఎస్సై జగన్ మోహన్**

బండి ఆత్మకూరు, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు అవగాహన ర్యాలీ చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎస్సై పోలీస్ సిబ్బంది, స్థానిక గ్రామ ప్రజలతో కలిసి బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంత జూటూరులో మోటార్ సైకిల్ ర్యాలీ చేసి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా



**సంత జూటూరులో మోటార్ సైకిల్ పై ర్యాలీ చేస్తున్న ఎస్సై జగన్మోహన్**

హెల్మెట్ ధరించాలని చెప్పారు. దీంతో ఏదైనా ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదాలు జరిగిన తలకు గాయాలు కాకుండా ప్రాణాపాయ స్థితి నుండి బయట పడే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే హెల్మెట్ ధరించడం వలన కళ్ళలో దుమ్ము, ధూళి పడకుండా రక్షణ కవచములా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు నుండి ఉల్చాల వరకు రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయాలి: డివైఎఫ్ఐ



కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నుండి ఉల్చాల బీ జె వరకు డబల్ రోడ్డు వేయాలని, రోడ్డుకు ఇరువైపుల మట్టి వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, ప్రకాష్ మండల నాయకులు అంజి తో కలిసి రహదారులు మరియు భవనాల శాఖ డిప్యూటీ జిల్లా అధికారి సిద్ధారెడ్డి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ కర్నూలు, ఉల్చాల ప్రధాన రహదారి లో రేమట,మీదుగా కొత్తకోట మంత్రాలయం వరకు ప్రతిరోజు వందలాది వాహనాలు ప్రయాణం చేస్తున్నాయని అన్నారు. పెరిగిన వాహనాల రద్దీకి ఇప్పుడున్న సింగిల్ రోడ్డు ఏమాత్రం సరిపోవడం లేదని తెలియజేశారు.ట్రాఫిక్ రద్దీగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే రోడ్డు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే ఇసుక రవాణా కోసం టిప్పర్లు,ఇతర భారీ వాహనాలు తిరగడం వలన రోడ్డుకు ఇరువైపులా భారీ గుంతలు పడ్డాయని ఎదురుగా వచ్చిన వాహనాలు కిందికి దిగడానికి అవకాశం లేక ప్రమాదానికి గురవుతున్నాయని తెలియజేశారు. నిన్నటి రోజున ఉల్చాల గ్రామానికి సంబంధించిన ఒక మహిళ ప్రమాదంలో మరణించగా 6 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలియచేశారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాలను చూసి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని తెలియజేశారు.ప్రజల సురక్షితమైన ప్రయాణాన్ని ప్రజల విలువైన ప్రాణాలను గమనంలో పెట్టుకుని వెంటనే ఇరువైపుల మట్టివేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీలో రాజకీయ జోక్యం తగ్గించాలి

## వలసలు నివారించాలి: సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్.



**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యం తగ్గించాలి, వలసలు నివారణకు కృషి చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందిపై వేధింపులు ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి నారాయణ, ఎం.డి అంజిబాబులు డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణయ్య గారిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయనకు వివరిస్తూ ఉపాధి హామీలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఎక్కువగా అయ్యాయని ఆ కారణం చేతనే ఆలూరు మండలంలో అరికెర గ్రామంలో హత్య జరిగినట్లు వచ్చింది, నిన్న ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో ఇద్దరు క్షేత్ర సాయి సిబ్బంది దారులు చేసుకొని పోలీస్ స్టేషన్లో పంచాయతీ చేసుకున్నారని, వీటన్నిటికీ కారణం నూతనంగా వచ్చిన ప్రభుత్వ విధానాలు అని చెప్పి వాళ్ళు విమర్శించారు, ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పు చేసి ఉంటే సస్పెండ్ చేసి ఉద్యోగం నుంచి తొలగించవచ్చు, కానీ ఏ తప్పు లేనటువంటి వారిపైన కక్ష సాధింపు జరుగుతా ఉంది, అలాగే ఒకే గ్రామంలో కూటమి సిఫారసు చేసిన సీనియర్ మేటికి మస్టర్ ఇవ్వడం, రెగ్యులర్ సీనియర్ మేటి, ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉన్నవారికి మస్తది ఇవ్వడం జరుగుతుంది, ఈ కారణంగా వ్యవసాయ కూలీలు కూడా గ్రామాల్లో ఉండే రాజకీయాల వల్ల ఎవరి వద్ద మస్టర్ తీసుకొని పనికి వెళ్లాలో అర్థం కాక, సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు, జిల్లాలో ఇప్పటికే దాదాపుగా 3 లక్షలకు పైగా కుటుంబాలు వలసలు వెళ్లాయి, దీనికంతటికి కారణం ప్రభుత్వ విధానాలే అని వారన్నారు, ఇప్పటికైనా క్షేత్రస్థాయి సిబ్బంది పైన వేధింపులు ఆపి వలసులు అరికట్టేందుకు కృషి చేయాలని వారు అన్నారు, అలాగే వలసలమైన కుటుంబాల పిల్లలు యొక్క చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయి, వారికి ప్రత్యేకంగా సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేసి విద్యాభ్యాసం నష్టపోకుండా చూడాలని కోరారు. డ్వామా పీడీ స్పందిస్తూ ఈ విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# హెల్మెట్ ధరించండి

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన





**నంద్యాల క్రైం, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోటర్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహానాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల కళ్ళలో దుమ్ము దులి పడకుండా రక్షణగా ఉండటమే కాకుండా అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు. మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదాని ఎవరైనా పోలీసుల మాటలను వినకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి

## -తమ ప్రాణాలు కాపాడుకోండి:-కే.సురేష్ బాబు(పాములపాడు ఎస్ఐ)




పాములపాడు జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్):-మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, యువతతో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎస్సై- సురేష్ బాబు ఆధ్వర్యంలో ఈ హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన ర్యాలీ పాములపాడులోని మెయిన్ రోడ్లమీద, కేజీ రోడ్డుపై, బస్టాండ్ సర్కిల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ టూ వీలర్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారని, గాయలపాలు అవుతున్నారన్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, తమకి ఏమైనా ప్రమాదం జరిగితే, తన కుటుంబానికి నష్టం జరుగుతుందనే విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినా చిన్న చిన్న దెబ్బలు తగిలి ప్రాణాపాయం లేకుండా బయటపడవచ్చని, ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, రోడ్డు మీదకు వచ్చినపుడు ఖచ్చితముగా హెల్మెట్ ధరించాలని, లేనియెడల పోలీసులు వాహనదారులపై అపరాధ రుసుము విధిస్తామని, మీ వాహనాలపై గల పాత చలానాలు చెల్లించాలని, లేనియెడల మీ యొక్క వాహనము సీజ్ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై-కె.సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు రామేశ్వరయ్య, రమణ, కానిస్టేబుళ్లు రసూల్, ఖాజా, టవేశ్వర్, జూటూరు తిరుపతయ్య, యువత పాల్గొన్నారు.

# అరికేర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్నను హత్య చేసినవారిని కఠినముగా శిక్షించాలి

## బి.గిడ్డయ్య....సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి.



**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు..ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గ పనిచేస్తున్న బండారి ఈరన్నను దారుణంగా నరికి హత్య చేయడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లును మార్చడం పరిపాటిగా మారిందని బలవంతంగా ఫీల్డ్ అసిస్టెంట్ బండారు ఈరన్నను రాజీనామా చేయాలని బెదిరిస్తూ ఒత్తిడి చేశారని, రాజీనామా చేయడానికి కొంత సమయం కోరినప్పటికీ పట్టించుకోకుండా ఈరోజు మోటార్ సైకిల్ పై పోతుండగా గొడ్డలితో నరికి దారుణముగా హత్య చేయడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తీవ్రంగా ఖండించారు. రాజీనామా చేయకుంటే హత్యలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. బండారు ఈరన్న ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని, జిల్లా పోలీసు యంత్రాంగం ఇలాంటి అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపాలని జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# సచివాలయాలు, ఆధార్ నమోదు ,మధ్యాహ్న భోజన పథకం లను తనిఖీ చేసిన ..ఎంపీడీవో .



వెలుగోడు జనవరి 24 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు పట్టణ చెంచు కాలనీలో జరుగుతున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని గండిపేట ప్రాథమిక పాఠశాలలో అమలుచున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పట్టణంలోని ఒకటి మరియు రెండు మరియు ఐదవ సచివాలయాలను శుక్రవారం నాడు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాలలో సిబ్బంది ప్రభుత్వ సర్వేలన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని చెప్పడంతోపాటు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. గండిపేట ప్రాథమిక పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం పై ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో ముమ్మర తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న ఏవో స్వాతి

బండి ఆత్మకూరు, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):- బండి ఆత్మకూరు మండలంలో మండల వ్యవసాయ అధికారి స్వాతి ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఆమె మండల కేంద్రం బండి ఆత్మకూరులోని దుర్గ భవాని, ఓంకారేశ్వర పార్నపల్లి గ్రామంలోని వసుమిత్ర, బిస్మిల్లా, ప్రశాంతి ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారి తనిఖీలు చేపట్టారు. అందులోని రికార్డులను పరిశీలించి గూడౌన్లలో నిలువ ఉంచిన ఎరువులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆమె దుకాణం దారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కొందరు డీలర్లు రైతులకు యూరియా కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులకు వారికి అవసరం లేని మందులు కట్టబెడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అలా చేస్తే ఎఫ్ సి ఓ 1985 యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె వారిని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. వీటితోపాటు దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలు ధరల వివరాలు నమోదు చేయాలని ఆమె దుకాణదారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల రవి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన హనుమంత రావు చౌదరి



**కర్నూలు ప్రతినిధి జనవరి 2 4 (రిపబ్లిక్ న్యూస్)** మాజీమంత్రి పరిటాల రవి వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలకు పిలుపునిచ్చిన తరుణంలో ప్రజల కోసం తెలుగుదేశం పార్టీలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల రాయలసీమ నాయకుడైన పరిటాల రవి సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించిన నేత అన్నారు. పరిటాల రవీంద్ర పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన నాయకుడు , అస్తమించని సూరీడు అని అన్నారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలై పోయిన నేత అన్నారు.

# వివిధ కోర్సుల ద్వారా స్వయం ఉపాధిలో రాణించాలి







కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) విద్యార్థినులు వివిధ కోర్సులను నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధిలో రాణించి కుటుంబ అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధి చేయాలని స్పెషల్ పోలీస్ డిఎస్పి మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం'రాజ్ కుమార్ ఫౌండేషన్ ద్వారా బ్యూటిషన్ కోర్సు' కర్నూల్ లోని సెయింట్ జోసఫ్ కాలేజీ లో బ్యూటిషన్ సర్టిఫికేషన్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోర్సు డిగ్రీ 1, 2, 3 సంవత్సరం చదివే విద్యార్థినులకు ఏర్పాటు చేయగా డి.ఎస్.పి ముఖ్యఅతిథిగా హాజరై బ్యూటీషియన్ కోర్సును ప్రారంభించారు. సందర్భంగా సమస్య నిర్వాహకురాలు రత్నకుమారి వారిని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకుని వారి కుటుంబ పోషణతో పాటు సమాజానికి కూడా వారు స్ఫూర్తి అనంతరం డిఎస్పీని సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నాగస్వామి నాయక్, సెయింట్ జోసఫ్ కళాశాల ప్రిన్సిపాల్ శాంత, రఫీయా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27 న ఉద్యోగుల భవిష్య నిధి సమావేశం



**నెల్లూరు, ప్రతినిధి జనవరి 24(రిపబ్లిక్ న్యూస్)** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నెల్లూరు ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిధి ఆప్కే నిఖత్ 2.0 కార్యక్రమాన్ని ఈ నెల 27 న, నెల్లూరు జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ కో ఓపెరటివే యూనియన్, సుబేదార్పేట, నెల్లూరు నందు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ ప్రోవిడెంట్ ఫండ్ కమీషనర్ అమితాబ్ శుక్ల, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ముప్పవరపు సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కొనసాగుతున్న పశు వైద్య శిబిరాలు



పశువులకు వైద్య పరీక్ష చేస్తున్న డాక్టర్ అనూష

**బండి ఆత్మకూరు, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం బండి ఆత్మకూరు పశువైద్య కేంద్ర పరిధిలోని లింగాపురం, పార్నపల్లి పశువైద్య కేంద్రం పరిధిలోని బి.కోడూరు గ్రామాల్లో ఆయా వైద్యశాలల వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ గౌసియా బేగంలు సిబ్బందితో కలిసి పశువులకు వైద్య పరీక్షలు చేశారు. పశు సంపదను పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పాడి రైతులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెవివోలు లక్ష్మీనారాయణ, సాయిచంద్, ఎల్ ఎస్ ఏ షేక్ మహబూబ్ బాషా , ఆహేలు శివశంకర్ రెడ్డి, సతీష్ ,జయశ్రీ, అర్జున్, లక్ష్మీ ప్రసన్న, ఉమామహేశ్వరి, సమీరా, సిబ్బంది సుధాకర్ రెడ్డి, గోపాలమిత్రులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ . చైతన్య విద్యాసంస్థలను వెంటనే రద్దు చేయాలి - ఎన్ఎస్‌యూఐ డిమాండ్

నంద్యాలప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) నంద్యాల కేంద్రం. పార్టీ కార్యాలయంలో. అనంతపురం నారాయణ, విద్యా సంస్థలలో జరిగిన సంఘటన న్యాయ విచారణ జరిపించాలి.

ముఖ్యమంత్రి ధోనీ రాజు యాదవ్ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. డిమాండ్ చేస్తున్నాం. ప్రతి రోజు విద్యార్థుల ఆత్మహత్యలతో రాష్ట్రంలో నారాయణ, చైతన్య విద్యాసంస్థలు మృత్యువుకు కేంద్రాలుగా ఉన్నాయని.ఇక్కడ చదువు కోసం పిల్లల భవిష్యత్తు కోసం అని తల్లి తండ్రులు తమ కష్టాలను లెక్కచేయకుండా అప్పులు చేసి ఈ విద్యా సంస్థ లలో చేరిపిస్తే, ఇక్కడ పిల్లలకు చదువు కంటే అక్కడ పెట్టే హింస ఎక్కువ అయినట్లు కనిపిస్తుంది. ప్రతి రోజు రాష్ట్రం లో ఎక్కడో ఒక చోట విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్టాలలో ఇది జరుగుతుంది.అధికారులు ఏమి చేస్తున్నారు, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారు, ఈ విధంగా ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు ఇలా అర్ధాంత రంగా జీవితాల ను కోల్పోతూ ఉంటే, ఆ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కళలు కన్నా తల్లి తండ్రుల పరిస్థితి ఎలా ఉంటుంది, వారి కడుపు కోత ను ఎవరు తీరుస్తారు.సమాధానం చెప్పాలి, ఈ ఆత్మహాత్య లకు పూర్తి బాధ్యత ప్రభుత్వం దే ఎందుకంటే వాటిని పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం దే అనుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, ఆ యాజమానికి రాష్ట్ర కేబినెట్



లో కూడా అవకాశం ఇచ్చారు. ఇక అక్కడ జరుగుతున్న అక్రమాలకు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపూరించినది.కేవలం వేలకు, వేలు ఫీజులను వసూలు చేయడం, కట్టని వేదించడం వల్ల పిల్లలు వారి బాధను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి లో ఇలా జీవితాలను ముగిస్తున్నారు. ఇది చాలా బాధ కరమైన విషయం. అందుకే నారాయణ ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించి, పిల్లల ఆత్మహత్య లకు కారణం అయినా వారి పై హత్య కేసు ను నమోదు చేయాలని, మరణించిన విద్యార్థుల తల్లి తండ్రులకునష్ట పరిహారం చెల్లించాలని, ఆ విద్యా సంస్థ ల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్. మరియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు విజయ్ కుమార్. నందికొట్కూరు మండల అధ్యక్షుడు సాయికుమార్ పాల్గొన్నారు .

# వలసల నివారణలో విఫలమైన రాష్ట ప్రభుత్వం

**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, పేదలు, కౌలుదారులు గ్రామాలు వదిలి ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నా, వలసలు నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వలసలు నివారించాలని, ఉపాధి హామీ పనులు మొదలుపెట్టాలని, రోజు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని, జాబ్ కార్డ్ తో నిమిత్తం లేకుండా 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఉపాధి కూలీలకు సకాలంలో పనులు కల్పించకపోతే చట్టంలో పొందుపరిచిన విధంగా పని కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఉపాధి హామీలో రాజకీయ జోక్యం నివారించాలని పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు, గుడారాలు అందుబాటులో ఉంచాలని, వంద రోజులు పని పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలకు గడ్డపారలు,పనిముట్లు ఇవ్వాలని, రెండు పూటలా పని విధానం తీసివేయాలని, టిసిఎస్ సాఫ్ట్వేర్ పునరుద్ధరణ చేయాలని,సమ్మర్ అలవెన్స్ పునరుద్దరణ చేయాలని,



లేబర్ కాంపోనెంటుకు కేటాయించిన నిధులను మెటీరియల్ కాంపోనెంట్ కు కేటాయించరాదని,ఉపాధి హామీలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, డ్వామా పీడీలకు మెమోరాండాలు సమర్పించడం జరిగిందని ఆవుల శేఖర్ తెలియజేశారు. కర్నూలు జిల్లా డ్వామా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయలక్ష్మి కి ఆవుల శేఖర్ తోపాటు వ్యవసాయ కార్మిక సంఘం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సి మహేష్, బాబయ్య,శేషు, మధు,తదితరులు కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వలసలు తీవ్రంగా పెరిగిపోయాయని, వలసలు నివారణకు ఏ చర్యలు తీసుకోవడం లేదని, ఉపాధి సిబ్బంది అలసత్వమే కారణమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయిపోతున్నా, ప్రభుత్వానికి, ఇటు సంబంధిత అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని తీవ్రంగా దుయ్యబట్టారు. ఉపాధి పనులు కల్పించిన ప్రాంతాలలో ఉపాధి కూలీలకు,కూలి సరిగా రానందున ఉపాధి హామీపై నమ్మకం లేక గ్రామీణ పేదలు,వ్యవసాయ కూలీలు వలసలకు సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. పెరిగిన ధరలకనుగుణంగా ఉపాధి హామీలో రోజు వేతనం 700 రూపాయలు ఇస్తేనే ఉపాధి హామీ కూలీలకు ఎంతోకొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీల వలసలను ఆపాలి, ఇప్పటికే వలసలు వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

# పాములపాడు మండలంలోని, వానాల,పాములపాడు గ్రామ శివారులలో డ్రోన్ కెమెరాలతో నిఘా నేత్రం

## :-కే.సురేష్ బాబు(ఎస్సై)



**పాములపాడు జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా(ఐపీఎస్) ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి ల సూచనలతో ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో వాడాల,పాములపాడు గ్రామాల శివారులలో నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట ఆడడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరుగుతున్నదన్నారు.ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను పసిగట్టడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు మౌలాలి,టవేశ్వర్, తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మహానందిలో ఫిబ్రవరి 24 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**- 24న ధ్వజారోహణం - 28న మహా రథోత్సవం**

**- సమిష్టి సహకారంతో విజయవంతం చేద్దాం**

**- విలేకరుల సమావేశంలో మహానంది ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డి**



మహానంది, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్): మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లు నంద్యాలలో వెలసిన బ్రహ్మనందీశ్వర స్వామివార్లను మహాశివరాత్రి ఉత్సవాలకు పెద్దలుగా ఆహ్వానించేందుకు ఆనవాయితీ ప్రకారం వెళతారని తెలిపారు. నంద్యాల పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఉత్సవాలు జరుపుకుంటూ ఇరుదేవేరుల ఉత్సవ పల్లకీలు మహానంది క్షేత్రానికి చేరుతాయన్నారు. 24న ఉదయం 8 గంటల నుంచి పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం ఉంటుందన్నారు. 25వ తేదీన సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. 26న మహాశివరాత్రి పురస్కరించుకుని రాత్రి 10 గంటల నుంచి లింగోద్భవ పుణ్యకాలంలో మహా రుద్రాభిషేకం, తెల్లవారుజామున(27న) 3 గంటలకు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు కల్యాణోత్సవాన్ని వేదోక్తంగా, నేత్రపర్వంగా జరుపుతామన్నారు. 27వ తేదీ ఉదయం శేష వాహనం, సాయంత్రం పుష్ప పల్లకి సేవ ఉంటుందన్నారు. 28వ తేదీ ఉదయం అశ్వ వాహనంపైన, సాయంత్రం నాలుగు గంటల నుంచి వేలాదిమంది భక్తజన సందోహం మధ్య రథోత్సవం ఉంటుందన్నారు. మార్చి 1వ తేదీన ఉదయం త్రిశూల స్నానం, ధ్వజ అవరోహణం, సాయంత్రం 6 గంటల నుంచి స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 1వ తేదీన పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ దేవిక, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు





మహానంది, జనవరి 24,(రిపబ్లిక్ న్యూస్):మహానందీశ్వర దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు మహానందీశ్వర స్వామి మూర్తులను అలంకరించారు. గణపతి పూజ, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు






**కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కర్నూలు మండలం వెంకయ్య పల్లె గ్రామ సమీపంలో ఉన్న పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఆధ్వర్యంలో బుధవారం పుల్లయ్య కాలేజీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు విద్యార్థినులకు మరియు సిబ్బందికి, కాలేజ్ బస్ డ్రైవర్స్ మరియు క్లీనర్లు కు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగారహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీవో భరత్ చవాన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ విద్యార్థులు బైక్ పోటీలు పెట్టుకొని అతివేగంతో ద్విచక్రనా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలు కొలిపోయి, కొంతమంది కాళ్లు చేతులు విరిగి అంగవైకల్యంతో ఏ పనులు చేసుకోలేక ఇంట్లోనే ఉండిపోయి తల్లిదండ్రులకు ఎంతటి క్షోభ పెట్టినవారుగా ఉంటారు. విద్యార్థులు గమనించి మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు ఒక గొప్ప పొజిషన్లో ఉండి మంచి పేరు తీసుకురావాలని ట్రాఫిక్ సిఐ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన గూర్చి తెలియజేస్తూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శశికుమార్ ఆర్టీవో భరత్ చావ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, నాగరాజా నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామాంజనేయులు ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, హోంగార్డులు పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అరికెర లో ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య....



## పదవి కోసమా? పాత కక్షల కోసమా?

ఆలూరు, జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్ దారుణహత్య. వేటకొడవళ్లతో నరికి హత్య చేసి గుర్తుతెలియని వ్యక్తులు. వివరాల్లోకి వెళితే.. ఆలూరుకు చెందిన ఈరన్న (42) ఐదేళ్ల నుంచి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. అతడిని గత రెండు నెలలగా రాజీనామా చేయాలని ఎవరో ఒత్తిడి చేస్తుండేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఈరన్న ద్విచక్రవాహనంలో వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు వేటకొడవళ్లతో నరికి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సీఐ వెంకట చలపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### స్పందించిన ఎమ్మెల్యే వీరపాక్షి :




ఆలురు మండలం అరికేరా గ్రామంలో వైస్సార్సీపీ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న హత్య గురించి తెలుసుకున్న ఆలూరు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం హత్య రాజకీయలను ప్రోత్సయిస్తుందని ద్వాజం ఎతారు కుటమి ప్రభుత్వం హత్య చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోనని మేము కూడా ఎంతకైన సిద్ధం అని అన్నారు.నిందుతులను కఠినంగా శిక్షించాలని అని అన్నారు. చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకలు అములు చేయకుండా ఇలా హత్య రాజకీయ చేయడం మంచి పద్ధతి కాదు అన్నారు .కురువ ఈరన్న కుటుంబనికి వైస్సార్సీపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అన్ని తెలపండం జరిగింది.

ప్రజా రిపబ్లిక్



# నాయకుల నీతులు – సముద్రంలో నీరు ఎవరికి ఉపయోగం పడవు.

కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)
ఒకప్పుడు ఓ సామ్రాజ్యంలో మంచి,ధార్మిక రాజు పాలన చేశాడు.అతను ప్రజలను న్యాయంగా పాలించే రాజు మాత్రమే కాదు, గొప్ప జ్ఞానవంతుడిగా కూడా పేరుగాంచాడు.ఒకసారి అతని రాజ్యంలో జరిగిన ఓ సంఘటన అందరికి గొప్ప నీతి నేర్పింది.ఒక రోజు రాజు తన మంత్రివర్యులను కలిసి "సముద్రంలో ఎంత నీరు ఉంటే అది ఎవరికి ఉపయోగపడుతుంది?" అని ఒక ప్రశ్న వేశాడు.దానికి మంత్రివర్యులు ఒక్కొక్కరుగా తమ అభిప్రాయాలు చెప్పారు.సముద్రపు నీరు నావికులకు ఉపయోగపడుతుంది అని ఒకరు అన్నారు.ప్రమాదంలో పడిన వారికి సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది అని మరొకరు చెప్పారు.మత్స్యకారులకు జీవనాధారంగా, ఒక రాజ్యం నుండి మరో రాజ్యానికి వస్తువులు సరఫరాకు ఉపయోగపడితుంది అని ఇంకొకరు అన్నారు.రాజు వాళ్ళని శ్రద్ధగా విన్నాడు.కానీ అతను ఇంకా మెరుగైన సమాధానాన్ని ఆశించాడు.దీంతో రాజ్యంలోని మేధావులను పిలిపించి ప్రశ్నించారు.వారి నుండి కూడా అసలైన సమాధానం రాలేదు.ఇలాంటి పరిస్థితిలో రాజు ఆందోళనలో పడ్డాడు.ఆ సమాధానం కోసం గ్రామంలోని ప్రజలను సైతం పిలిపించి ప్రశ్నించాడు.అందులో ఒక వృద్ధుడు తన అభిప్రాయం తెలియచేస్తూ...అంటే మన రాజ్యాన్ని పాలించే నాయకుడికి నాయకుల నీతులు...సముద్రంలోని నీరు ఎవరికి ఉపయోగపడవు అనే సూక్తి కూడా తెలియదా అని సూటిగా చెప్పాడు.దీంతో మారువేషంలో ఉన్న రాజుకు కోపం వచ్చి,ఆ వృద్ధుడికి ఉరి వేయాలని తీర్పు ఇచ్చాడు. ఈ నేపథ్యంలో వృద్ధుడిని సైన్యం కారాగారంలో వేశారు.శిక్ష అమలుకు ప్రయత్నం చేస్తున్నారు.ఒక రోజు సైన్యంలోని ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటూ వృద్ధుడు కరెక్ట్ గా ప్రశ్నించాడు.ఆ ప్రశ్నకు రాజుకు కోపం వచ్చింది.కాని తన అజ్ఞానాన్ని ఆత్మవిమర్శ చేసుకోకపోవడం బాధాకరం అని ఆవేదన చెందారు.ఏదిఏమైనా వృద్ధుడిని ఉరితీయడం సరైంది కాదు అని ఒక సైనికుడు ఇంకొక సైనికుడితో చెప్పాడు. దానికి మరో సైనికుడు మాట్లాడుతూ అరె మన రాజ్యంలో నాయకుడు ఎంత దుర్మార్గమైన పనులు చేసిన మనతోపాటు, ప్రజలు భరించాలి.కాని ప్రశ్నించే స్వాతంత్రం ఇంకా రాలేదు అని అన్నాడు.మనం ఒక నాయకుడి క్రింద బానిసలం,వారి ఆదేశాలు పాటించడం,వారికి భజన చేయడం వల్లే మన కుటుంబాలను పోషించుకుంటున్నాం. లేకపోతే



ఆ వృద్ధుడికి పట్టిన గతే మనకు పడుతుంది అన్నాడు.అంతేకాదు ఇలా ప్రశ్నించిన ఎంతో మంది కుటుంబాలను...ఈ నాయకులు... ప్రశ్నించిన కుటుంబాల్లోనే చిచ్చులు పెట్టి విచ్చిన్నం చేసి,వారిని అంతం చేసిన ఘటనలు దగ్గరగా చూస్తున్నాం. అందుచేత మనం బతకాలంటే.నాయకుడికి ఊడిగం చేయడం తప్పా...మరో మార్గం లేదు అని చెప్పాడు.ఆ సైనికుడి మాటలు విన్న మొదటి సైనికుడు ఏమి మాట్లాడలేకపోయాడు.చివరకు వృద్ధుడి ఉరిశిక్షకు అంతా సిద్ధం చేశారు.ఆ సమయంలో రాజు ఆ వృద్ధుడి చివరి కోరిక ఏదో తెలపాలని చెప్పాడు.ఇందుకు వృద్ధుడు...రాజును ఒక కోరిక కోరాడు.నేను కొద్ది క్షణాల్లో చనిపోతున్నాను.చివరి సమయంలో తమరిని రెండు ప్రశ్నలు వేస్తాను.వాటికీ సమాధానం చెప్పగలరా అన్నాడు.ఆ...ఒకే...అడుగు అంటూ రాజు ఆదేశించాడు.దీంతో...వృద్ధుడు...1.మీకు ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఉందా ? 2. ప్రజలకు తమరి పాలనలో న్యాయం జరుతుందని అనుకుంటున్నారా? అంటూ రెండు ప్రశ్నలు వేశాడు.అప్పటికి మరోసారి రాజుకు కోపం వచ్చింది.వృద్ధుడితో...నీకు చావు దగ్గర పడిన అహంకారం తగ్గలేదు అన్నాడు.అందుకు వృద్ధుడు నవ్వుతూ... నాకు వచ్చే చావు నుండి భయం లేదు. అయితే ఇలాంటి నాయకుల వల్ల రాజ్యంలోని ఎలాంటి ఉపయోగం లేదు అని ప్రజలు గుర్తిస్తే చాలు....వారి తరంలో మంచి నాయకుడిని కోరుకుంటారు.ఆనాడు మన రాజ్యం అభివృద్ధి చెందుతుంది అనే నమ్మకం నాలో బలంగా ఉంది అన్నాడు. దానికి రాజు మాట్లాడుతూ...నాకన్నా మంచి రాజు ఎవరు వస్తాడు.నన్ను ఓడించే దమ్ము, ధైర్యం ఎవరికి ఉంది అని ఆవేశం చెందాడు. అందుకు వృద్ధుడు రాజును ప్రశ్నిస్తూ...నేను తమరి సమాధానం అడిగాను...మీ కోపాన్ని కాదు అన్నాడు.రాజుకు ఏమి తోచలేదు. చావు దగ్గర పడిన వృద్ధుడు తన పాలనను అంగీకరించడం లేదు అంటే...నాలో ఏదో లోపం ఉంది అని అప్పుడు గ్రహించాడు. సావదానంగా నా పాలనలో లోపం ఏముందో చెప్పగలవా? అని వృద్ధుడిని అడిగాడు.అందుకు వృద్ధుడు ఒక చిన్న కథ చెపుతాను వింటావా అన్నాడు.చెప్పమని రాజు కోరాడు.వృద్ధుడు కథ చెపుతూ...ఒక రాజ్యంలో తమరిలాంటి రాజు ఒకరు ఉండేవారు.అతని పాలనలో ప్రజలు కొంతకాలం సంతోషంగా జీవించారు.రాను రాను రాజుపై ప్రజలు విరక్తి చెందారు.ఆ రాజు పాలన వల్ల తమకు నష్టం జరుగుతుంది అని భావించారు.ఈ విషయం రాజు దృష్టికి చెప్పాలని రాజ్యంలోని భావించారు.కాని రాజును కలవాలంటే అధికారులు అవకాశం కల్పించలేదు. ఏదిఏమైనా రాజును కలవాల్సిందే అన్న అభిప్రాయంతో ప్రజలు రాజును బహిరంగంగా విమర్శించడం మొదలుపెట్టారు.అప్పుడు ఆ రాజు ప్రజలను నేరుగా రాజకోటకు పిలిపించాడు. ప్రజలతో మాట్లాడాడు.ఆ సమయంలో ప్రజలు రాజుకు రాజ్యంలో జరుగుతున్న పరిణామాలు వివరించారు.తమరు మంచిపాలనా అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు.కాని తమరు ఏర్పాటుచేసిన అధికారులు తమ పేరు చెప్పుకుంటూ, తమరికి తెలియకుండానే ప్రజలను దారుణంగా దోపిడీ చేస్తున్నారు.తమరిపై ఉన్న అభిమానంతో మేము చెప్పలేకపోయాం.కావున తమరి పాలనను వ్యతిరేకించాం.ఇప్పటికైనా తమ పాలనాలోని లోపం తెలుసుకుంటారనే నమ్మకం మాలో ఉంది.ఒక చిన్న విషయం తమరికి చెప్పాలనే నిర్ణయంతో తమరిని ఎదురించాం అన్నారు.అందుకు రాజు సైతం అంగీకరించి,విషయం చెప్పమని ప్రజలను కోరాడు.దానికి ప్రజలు మాట్లాడుతూ ఒక కుటుంబంలో తల్లి,తండ్రులు తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని నిరంతరం కష్టపడతారు.అలా కష్టపడిన వారిని పిల్లలు గుర్తిస్తారు.కాని ఎవరో సంపాదించినా ఆస్తులను అనుభవిస్తూ తమ సార్థం కోసం పిల్లలను సైతం బలిపశువులను చేసే వారిని ఎవరు గుర్తించరు.అలాగే రాజ్యంను పాలించే నాయకులను కూడా అన్నారు.నాయకులను...ప్రజలు కూడా తమ తల్లి,తండ్రులుగా భావిస్తారు. మంచిపాలనా చేస్తే అభిమానం పొందుతారు.లేనిపక్షంలో తిరస్కరింపబడతారు.నాయకుడు ఎలాంటి లక్ష్యంతో పాలనా చేసిన రాజ్యంలో నియమించిన అధికారుల

**నేటి కథ..**

పనితీరు కూడా గమనించాలి.లేనిచో నాయకుడి లక్ష్యం ప్రజల్లో నీరుకారుతుంది.కనీసం ఇప్పటికైనా తమరు రాజ్యంలో అధికారుల తీరును గమనిస్తూ పాలనా చేయాలనీ కోరుతున్నాం అని ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఆనాటి నుండి రాజ్యంలోని ప్రతి అధికారులను గమనిస్తూ మంచి పాలనా చేయడంతో ఆ రాజ్యం ఇతర రాజ్యాలకు ఆదర్శప్రాయం అయింది అని వివరించారు.మరి మీ పాలనలో జరిగుతున్న పరిస్థితులను గమనించకపోవడం వల్ల ప్రజలకు నష్టం జరుగుతుంది.ప్రజలకు తమరు ఇచ్చిన హామీలు అమలులో నిర్లక్ష్యం జరగడంతోనే నేను తమరిని ప్రశ్నించాల్సి వచ్చింది అన్నాడు.అప్పుడు రాజు వృద్ధుడిని ఒక ప్రశ్న వేశాడు.నాయకుల నీతులు – సముద్రంలో నీరు ఎవరికి ఉపయోగం పడవు అనే సూక్తికి వివరణ నీకు తెలుసా అన్నాడు.అందుకు వృద్ధుడు...నాయకుడు చెప్పే నీతులు అమలులో ఉండవు... సముద్రంలోని నీరు ఎవరికి ఉపయోగపడవు అని సమాధానం ఇచ్చాడు.దానికి రాజు వృద్ధుడితో ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించాడు. ప్రశ్నకు వృద్ధుడు తమ పాలనలో ప్రజలకు చెప్పిన నీతుల ఆధారంగా తమ ఆచరణలో ప్రజలకు దగ్గర కాలేకపోయారు.ఒకసారి తమరు ఆత్మవిమర్శ చేసుకోండి.అర్థం అవుతుంది.అలాగే సముద్రంలోని నీరు అధికంగా ఉప్పగా ఉండడం వల్ల ఆ నీటిని ప్రజలు దేనికి ఉపయోగించుకోలేరు.ఆలా పుట్టుందే...ఈ సూక్తి అన్నాడు.అందుకు రాజు పూర్తిగా ఆత్మవిమర్శ చేసుకున్నాడు. వృద్ధుడికి ఉరి శిక్షను రద్దు చేశాడు. అప్పటినుండి తన సలహాదారుడిగా ఆ వృద్ధుడికి అవకాశం ఇచ్చారు.వారి సలహాలు పాటించడంతో రాజ్యాన్ని అభివృద్ధి బాటలో పాలనా చేశాడు.

**ఈ కథ...సారాంశం ::**
రాజ్యం అంటే ఒకడి సొత్తుకాదు... నాయకుడిపై అభిమానం ఉండవచ్చు.కానీ అభిమానం వేరు.పాలనా వేరు.నాయకుల పాలనలో నాయకులు చేసే తప్పులను ప్రశ్నిస్తేనే ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుంది.భజన చేయడం వల్ల కాదు. అనేది నీతి.

# పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరం కృషి చేద్దాం

## పాఠశాల విద్యా కమిషనర్ వి. విజయ రామరాజు







కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)
పాఠశాల కేంద్రంగా అమలవుతున్న విద్యావిధానాలు క్షేత్రా స్థాయిలో ఆచరణాత్మకంగా సత్ఫలితాలు సాధించాలని, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాల విద్య సంచాలకులు మరియు కమీషనర్ వి.విజయరామరాజు అన్నారు. శుక్రవారం ఉదయం కర్నూలు నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కర్నూలు ఉమ్మడి( కర్నూలు- నంద్యాల) జిల్లాల్లోని పాఠశాలలను బలోపేతం చేయడం, జీవో నెంబర్ 117 ఉపసంహరణ అనంతపరిణామాలు, ప్రత్యామ్నాయ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించినందున పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు అధికారులు, జెడ్పీ సీఈవోలు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అధ్యక్షతన సాగిన ఈ సమావేశంలో డీఈఓ శ్యామ్యూల్ పాల్ ఉమ్మడి జిల్లాల డివిజనల్ ఉపవిద్యాధికారులు, నియోజకవర్గ అధికారులు, మండల విద్యాధికారులు 1%ు%2, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు



గా 395 మంది హాజరు అయినారు .పాఠశాలలు బలోపేతము చేయడానికి సూచనలు ఇవ్వడం జరిగింది జిల్లాల పరిణామాలు తద్వారా ప్రాథమిక, సెకండరీ విద్యలో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ విధానాలపై చర్చించారు. వారి నుండి పలు సూచనలు తీసుకున్నారు. అసలు విద్య వ్యవస్థ ఎక్కడ కుంటు పడింది అనే దగ్గర నుండి ఎలా బాగు పరచాల అనే వరకు చర్చించినారు . అసలు ఆన్లైన్ లో ఉన్న డేటా , ఫిసికల్ గ ఉన్న డేటా ను constuency ఆఫీసర్స్ మరియు MEOs వెరిఫై చేసి జిల్లా విద్య శాఖా అధికారి ద్వారా కలెక్టరు ద్వారా కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పంపించాలని తెలిపారు.

# రాజ్ భవన్ లో గణతంత్ర వేడుకలకు మహానంది మోడల్ విద్యార్థినికి ఆహ్వానం

## - మోడల్ స్కూల్ టు రాజ్ భవన్ వరకు



మహానంది, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):
విజయవాడలోని రాజ్ భవన్ లో జరిగే రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా నిర్వహించే అట్ హెూమ్ కార్యక్రమానికి రాష్ట్రం లోని ఏడు మంది విద్యార్థులకు అవకాశం రాగా అందులో ప్రత్యేక ఆహ్వానితులుగా మహానంది మోడల్ స్కూల్ విద్యార్థినికి ఆహ్వానం వచ్చినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గీతావాణి పేరు ఎంపిక చేశారని గవర్నర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. ఇటీవల జాతీయ స్థాయికి ఎంపికైన జీవ వైవిధ్యం ప్రాజెక్టులో గీతావాణి కీలకపాత్ర పోషించింది అన్నారు. గీతా వాణి ఎంపిక పట్ల మోడల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అభినందించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు.

# పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు, ఉత్సాహం

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ మంది ఎఎస్సైల కు ఎస్సైలుగా పదోన్నతులు.



కర్నూలు ప్రతినిధి జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)
రాయలసీమ రేంజ్ లోని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 9 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతులు రావడం జరిగింది. ఈ సంధర్బంగా శుక్రవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని , మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని , విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు సూచించారు. వీరందరూ 1991 బ్యాచ్ కు చెందిన వారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

# మహానందిలో 1.20లక్షల లడ్డూలు సిద్ధంగా ఉంచుతాం: ఈవో



మహానంది, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):
మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గత ఏడాది 1,10,000 లడ్డూ ప్రసాదాలు విక్రయించామని మహానంది ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ మేరకు లడ్డు, పులిహోర ప్రసాదాలు సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం 1,20,000 లడ్డూలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రసాదాలు విక్రయిస్తామన్నారు.

## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న
# ది ఫ్యామిలీ మ్యాన్-3




ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



## కాలేజీలకు డుమ్మాకొట్టి ఆడిటోరియంలకు వెళ్లేదాన్ని
### : సాయిపల్లవి

తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్షికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు డుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్‌నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్‌కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.

## ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా
### : సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %ఖున్ దీథ్ఖుష్త్రఖఅఒ% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

## ఏదీ రాసు కుంటారో రాసుకోండి
### : సారా అలీఖాన్



బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండింగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. అయితే ఆమె ట్రిప్స్ కు రెగ్యులర్ వెళ్లే విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి. మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేంటంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి భక్తురాలో ఆమె ఫాలోయర్స్ కి బాగా తెలుసు. ఆమె తరుచుగా కేదార్నాథ్ ఆలయాన్ని సందర్శించే విషయం తెలిసిందే. ఇటీవలే ఏపీలోని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కూడా దర్శించుకున్నారు. ఇదంతా పక్కనా పెడితే.. ఆమె యాక్టర్ అరుణ్ బజ్వా ప్రతాప్ తో కేదార్నాథ్ వెళ్లిన ఫోటోలు ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాయి. వీళ్లిద్దరు స్నేహితులు మాత్రమే కాదు డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపించాయి. ఇది ఇలా ఉండగానే రాజస్థాన్ లో వీరిద్దరూ ఒకే ప్రదేశంలోని ఫోటోలని వేరువేరుగా షేర్ చేశారు. దీంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఈ నేపథ్యంలోనే అర్జున్ బజ్వా మరింతా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం వైరల్ గా మారింది. ఆయన ఏమన్నారంటే. రీసెంట్ గా బజ్వా, సారాల రిలేషన్షిప్ గురించి అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై బజ్వా స్పందిస్తూ..”ఎవరు ఏది రాయాలి అనుకుంటే అది రాస్తారు. అది వారి డ్యూటీ. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే. నేను కూడా నేను చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తున్న” అన్నారు. దీంతో కొందరు ఆ జంటకు ప్రైవసీ ఇవ్వాలని అభిప్రాయాలూ వ్యక్తం చేస్తుంటే. మరికొందరు ఆయన వార్తలను ఖండించలేదు కాబట్టి.. వాళ్లిదరు డేటింగ్ లో ఉన్నా వార్తలు నిజమే అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.




## దోమకొండ గడికోట ఆలయంలో ప్రియాంక చోప్రా ప్రత్యేక పూజలు

మొన్న చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన నటి ప్రియాంక చోప్రా... ఈరోజు కామారెడ్డి జిల్లాలోని దోమకొండ గడికోట సుప్రసిద్ధ మహాదేవుని ఆలయానికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి ఇవాళ ఉదయం కారులో దోమకొండకు చేరుకున్నారు. గడికోటకి వచ్చిన బాలీవుడ్ నటికి ట్రస్ట్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదీరిన సోమసూత్ర శివలింగానికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారామె. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రియాంక తన ఇన్‌స్టా స్టోరీస్‌లో అభిమానులతో పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది. ఇదిలాఉంటే.. అమెరికన్ పాప్ సింగర్ నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ హాలీవుడ్‌లోనే మకాం వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఆమె టొరంటో నుంచి హైదరాబాద్‌లో దిగారు. దీనికి కారణం సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో తెరకెక్కున్న ఎస్ఎస్ఎంబీ 29 ప్రాజెక్టులో ఆమె భాగం కానున్నారట. ఈ మూవీలో హీరోయిన్‌గా ప్రియాంకను తీసుకున్నారని బీటౌన్ సర్కిల్ టాక్. కాగా, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్



హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ప్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు

## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను
# స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు



సినీ పరిశ్రమకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న అతి పెద్ద చర్చ ఏమిటంటే... ఫేక్ కలెక్షన్స్! మా సినిమాకు వందల కోట్లు వచ్చాయంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటిస్తున్నారు. ఈ కలెక్షన్స్ నిజమేనా అనేదానిపై స్పష్టత ఉండడంలేదు. ఈ క్రమంలో ఐటీ అధికారులు టాలీవుడ్ ప్రముఖులపై పడ్డారు. కలెక్షన్లు ఎంత వచ్చాయి? దానికి తగ్గట్టుగా లెక్కలు చూపించారా? అనే కోణంలో రెయిడ్స్ చేస్తున్నారు.గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల నిర్మాత దిల్ రాజు నివాసం, కార్యాలయంలో వారు సోదాలు జరిపారు. నాలుగు రోజుల ఐటీ సోదాల్లో దిల్ రాజుకు సంబంధించిన పలు కీలక అంశాలను ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆయన ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ టీమ్ ప్రస్తుతం లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్నట్టు సమాచారం. దిల్ రాజు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో కూడా డాక్యుమెంట్లను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అటు, పుష్ప-2 సినిమాకు సంబంధించి రూ. 1,800 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్టు మేకర్స్ ప్రకటించారు. కానీ దానికి తగినట్టుగా పన్నుల చెల్లింపులు జరిగనట్టు ఐటీ అధికారులు గుర్తించారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో ఐటీ అధికారులు 55 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com